**Movie:** Nani(2004) **Song:** Pedave Palikina **Lyricist:** Chandra Bose

**Singers:** Unni Krishnan,Saadana Sargam **Music Director:** AR Rahman

---

పెదవే పలికిన మాటల్లోనే తియ్యని మాటే అమ్మ కదిలే దేవత అమ్మా కంటికి వెలుగమ్మా||2||

తనలో మమతే కలిపి పెడుతుంది ముద్దగా

తన లాలిపాటలోని సరిగమ పంచుతుంది ప్రేమ మధురిమ

పెదవే పలికిన మాటల్లోనే తియ్యని మాటే అమ్మ  కదిలే దేవత అమ్మా కంటికి వెలుగమ్మా||2||

తనలో మమతే కలిపి పెడుతుంది ముద్దగా

తన లాలిపాటలోని సరిగమ పంచుతుంది ప్రేమ మధురిమ

మనలోని ప్రాణం అమ్మ మనదైన రూపం అమ్మ ఎనలేని జాలి గుణమే అమ్మ

నడిపించే దీపం అమ్మ కరుణించే కోపం అమ్మ  వరమిచ్చే తీపి శాపం అమ్మ

నా లాళి అమ్మగా ఔతుండగా  జోలాలి పాడనా కమ్మగా కమ్మగా || పెదవే పలికిన||

పొత్తిళ్ళో ఎదిగే బాబు నా ఒళ్ళో ఒదిగే బాబు  ఇరువురికి నేను అమ్మవనా..

నా కొంగు పట్టే వాడు నా కడుపున పుట్టేవాడు  ఇద్దరికి ప్రేమ అందించనా..

నా చిన్ని నాన్న నీ వాడి నాన్న నీ  నూరేళ్ళు సాకానా చల్లగా చల్లగా

ఎదిగి ఎదగని ఓ పసికూనా ముద్దులకన్నా జోజో   బంగరు తండ్రీ జోజో బజ్జో లాలీ జో

పలికే పదమే వెనక కనులార నిదురపో

కలలోకి నేను చేరి తదుపరి పంచుతాను ప్రేమ మాధురి

ఎదిగీ ఎదగని ఓ పసికూనా ముద్దులకన్నా జోజో

బంగరు తండ్రీ జోజో బజ్జో లాలీ జో

బజ్జో లాలీ జో బజ్జో లాలీ జో బజ్జో లాలీ జో

www.telugulyrics.org



Contributed By: Chandrakanth Jampala